మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మంగళవారం 9 ఏప్రిల్ 2024 పేజీలు 8

# సమయపాలన పాటిస్తూ నిబద్ధతో పనిచేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేట మేజర్‌న్యూస్:** సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మద్దూరు మండల పరిధిలో గర్భిణీలను ప్రసవం కోసం నారాయణపేట జిల్లా ఆసుపత్రికి ఎవరు తీసుకు వెళ్లడం లేదని, ఈ విషయం ఆదివారం తాను జిల్లా ఆసుపత్రి ని తనిఖీ చేసిన సమయంలో స్వయంగా మద్దూరు మండలానికి చెందిన వాళ్ళే తనకు చెప్పారని కలెక్టర్ తెలిపారు. అసలు ఇక్కడ

మిగతా 2లో

# నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలి

## - మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె. అరుణ



**గద్వాల మేజర్‌న్యూస్ :** గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె.అరుణ హాజరై మాట్లాడుతూ ప్రతి బూతులలో అత్యధికంగా బిజెపి పార్టీకి ఓటు వేసే బాధ్యత మీ అందరిపై ఉన్నదని అన్నారు. రోజు కొంత సమయం కేటాయించి ప్రజలకు సంక్షేమ పథకాలు, నరేంద్ర మోడీ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఆరు గ్యారెంటిలు అని చెప్పి మోసం చేశారు. ఇప్పుడు మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు గ్యారెంటీలు అని మోసం చేస్తున్నారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండి బిజెపి గెలుపుకు కష్ట పడలని అన్నారు. 17 పార్లమెంటు సీట్లు గెలిస్తేనే ఆరు గ్యారెంటిలు అమలు చేస్తారంట. 17 సీట్లు గెలిచేది లేదు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది లేదు 6 గ్యారంటీలు అమలు చేసేది లేదు. దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం వికసిత భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్న

మిగతా 2లో

# అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దు

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి
- భారాస నేత డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ దొంగ హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కిందని భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా సోమవారం నాగర్‌కర్నూల్‌లో పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చే అబద్ధపు హామీలు, మ్యానిఫెస్టోలు నమ్మి ప్రజలెవరూ మోసపోవద్దన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా గారడీల పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం,పదేళ్ల నిజమైన పాలన అందించిన భారాసల మధ్య జరుగుతున్నాయన్నారు. గత కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్టం సస్యశ్యామలం అయిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో కరువు వచ్చి పంటలు ఎండిపోతున్న,రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపి పార్టీలు రెండుకలిసి ప్రాంతీయ పార్టీలను మట్టుపెట్టాలని చూస్తున్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వల్లే సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్,భాజపా వల్లే ఉత్తర భారత దేశం అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. ప్రాంతీయ పార్టీల మూలంగానే దక్షిణ భారత దేశం అభివృద్ధి చెందిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి

మిగతా 2లో

## ఎలాంటి విప్ జారీ చేయకుండా

# సస్పెండ్ చేయడం సమంజసం కాదు

- అవిశ్వాస సమావేశానికి 6గురు కౌన్సిలర్లు హాజరైతే నలుగురిని సస్పెండ్ చేయడం అవివేకం
- మిగిలిన ఇద్దరు కౌన్సిలర్లను సస్పెండ్ చేయకపోవడం అంతర్యమేమిటి?
- విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు



2లో

# ప్రెస్ క్లబ్ ఎవరి జాగీరు కాదు...అది జర్నలిస్టుల సొత్తు

- ఐజెయు నాయకులు డబ్బులు పెట్టి కొన్నారా?
- ప్రెస్‌క్లబ్ నిధులు దుర్వినియోగం అవుతుంటే నిద్రపోయారా?
- జర్నలిస్టుల సమస్యలపై బహిరంగ చర్చలకు సిద్ధమా?
- జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్‌లో సీనియర్ జర్నలిస్టుల కృషి వల్ల ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ప్రెస్‌క్లబ్ ఎవ్వరి జాగీరు కాదని అది

మిగతా 2లో

# రంజాన్ ప్రార్ధనలకు ఏర్పాట్లు పూర్తి చేస్తాం

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ఈద్గా దగ్గర నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలకు ఏ ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం అని మహబూబ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఈద్గా ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ ఈద్గా కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈద్గా దగ్గర ఏర్పాట్ల పై మున్సిపల్ చైర్మన్‌ని, ఈద్గా కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే ప్రత్యేక ప్రార్ధనలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం అని ఆయన చెప్పారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు ప్రశాంతంగా చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి అని ఆయన చెప్పారు. ఏర్పాట్లు కోసం మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మున్సిపల్ సిబ్బంది కూడా ప్రత్యేక ప్రార్థనలు పూర్తి అయ్యేవరకు అందుబాటులో ఉంటారని ఆయన చెప్పారు. వచ్చే రెండు సంవత్సరాల లోగా అత్యంత సౌకర్యవంతంగా ఈ ఈద్గా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం అని, ఈ ఈద్గాను అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రంజాన్ పండుగ ను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, అవేజ్, ఫయీమ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి, జహీర్, ఈద్గా కమిటీ సభ్యులు తక్ హుస్సేన్, గౌస్ పాషా, ఇదిరీస్, ఖాదర్ పాషా, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటిస్తూ నిబద్ధతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏఎన్ఎంలు, అశా కార్యకర్తలు పని చేస్తున్నారా అని ప్రశ్నించారు. మద్దూరు పరిధిలోని మొత్తం 11 సబ్ సెంటర్లలో మార్చి, ఏప్రిల్ నెలలో ఎంతమంది గర్భిణీలను ప్రసవం కోసం జిల్లా ఆసుపత్రికి పంపించారని అడిగి తెలుసుకు న్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో ఎన్ని డెలివరీలు అయ్యాయని, ఎందుకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని సంబంధిత ఏఎన్ఎం ను ప్రశ్నించారు. గర్భిణీలకు వైద్య పరీక్షల కోసం 102 వాహనం అందుబాటులో ఉంటుందా అని, ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని ఏఎన్ఎంలను అడిగారు. ప్రతినెలలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయి?.. గర్భిణీలను కాన్పుల కోసం ఏ ఆసుపత్రికి పంపిస్తున్నారని ప్రశ్నించారు. హైరిస్క్ కేసుల విషయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మద్దూరు పరిధిలోని గర్భిణీలకు రక్త హీనత లోపం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఐరన్ మాత్రల పంపిణీ గురించి ఆరా తీశారు. గర్భిణీల నమోదుతో పాటు కాన్పు జరిగే వరకు వారికి ప్రభుత్వ పరంగా అందించిన వైద్య సేవల వివరాలన్నీ రికార్డులో ఉండాలన్నారు. దుప్పట్ ఘాట్, గోకుల్‌నగర్, పల్లెర్ల, పెదిరిపాడు గ్రామాలకు సంబంధించి గత నెల ఎన్ని డెలివరీలు అయ్యాయని, ఈ నెలలో ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇమినైజేషన్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. వైద్య సేవల పరంగా అనుకున్నంత పని జరగడంలేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొందరు ఉదయం ఆలస్యంగావచ్చి మధ్యాహ్నానికే ఇళ్లకు వెళ్ళిపోతున్నారన్నారని, ఈ విషయం ఎవరికీ తెలియదని, తమను ఎవరూ ఏమీ అనడం లేదని అనుకుంటే చర్యలు తప్పవని హెచ్చరిచారు. ఏఎన్ఎంల పనితీరును క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలన్నారు. గ్రామాల వారీగా ఏఎన్సీ, ఎన్సిడి నమోదును అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడి కార్యక్రమంలో ఏఏ టెస్టులు చేస్తున్నారని, ఎన్సిడి ఎంత వరకు వచ్చిందన్నారు. ఎన్సిడిలో బి.పి. షుగర్ టెస్టులు చేసిన తర్వాత పేషంట్ల ట్రీట్మెంట్ బుక్‌లో అన్ని వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మద్దూరు మండల కేంద్రంలోని రైస్ మిల్లు ను తనిఖీ చేసి సి ఎం ఆర్ డెలివరీ పై ఆరా తీశారు.

## ప్రజలకు వివరించాలి

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోడీ ని మనమందరం ఆశీర్వదించాలి. కరోనా కష్ట సమయంలో దేశ ప్రజలకు వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చి, రేషన్ బియ్యం ఇచ్చి ఆదుకున్నది నరేంద్ర మోడీ. కాంగ్రెస్ అసమర్థ పాలనలో కరువు మరియు నీరు, కరెంటు కష్టాలు గద్వాల నియోజకవర్గంలో పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జడ్పీ చైర్ పర్సన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బలిగేర శివారెడ్డి,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దాసు, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమి ఇసాక్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు భీమ్లా నాయక్ తదితరులు ఉన్నారు.

## అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

జనార్దన్ రెడ్డి అన్నారు. భారాస పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోలేక పోవడం వల్లే ఓడిపోయమన్నారు. రైతులకు సాగనీరు అందించడంలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కందనూలు చెరువు ఎండిపోవడానికి కారణం కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలనే కారణమని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అసాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయమని ప్రశ్నిస్తే భారాస నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు.భారాస కార్యకర్తలు ఎవరూ అక్రమ కేసులకు బయపడవద్దని, గడప గడపకు వెళ్ళి పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు.ఈ ఎన్నికల సన్నాహక సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పీ చైర్మన్ శాంత కుమారి,మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జడ్పీ చైర్మన్ శాంతకుమారి, రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, బైకాని శ్రీనివాస్ యాదవ్, పలువురు జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** క్రోధి నామ సంవత్సరం అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, తెలుగు ప్రజలకు నూతన సంవత్సరాది అయిన ఉగాదిని ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్,అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వారికీ ఉగాది పండగా ఎంతో ప్రాముఖ్యము కలదు అని తెలిపినారు ఉగాది అంటేనే షడ్రుచుల సమ్మేళనంగా చేసే పచ్చడి గుర్తు వస్తుంది. తీపి, చేదు, వగరు, పులుపు కలగలిపిన సమ్మేళనమే ఉగాది పచ్చడని ఇందులో మన జీవిత భావాలను తెలిపే నిఘూడ అంశాలు ఇమిడి ఉన్నాయని అన్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలను పెటుకొని, ఆ లక్ష్యాలను అందుకునేందుకు ప్రణాళికబద్ధంగా కష్టపడాలని అన్నారు. ఉగాది పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

# రెచ్చిపోతున్న ఫిల్టర్ ఇసుకాసురులు

### - వార్తలు రాస్తే అంతుచూస్తానని జర్నలిస్టుకు హెచ్చరిక



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని ఇప్పటూర్ చౌటపల్లి కారూర్ మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నారు అని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో సోమవారం పోలీసు స్టేషన్ లో ఎస్సై అభిషేక్ రెడ్డిని వివరణ ఇవ్వాలని సంప్రదించగా అక్కడే ఉన్న ఫిల్టర్ ఇసుక తయారు చేసే వ్యక్తి చింతకాయల ఉమాపతి జర్నలిస్టును దగ్గరకు పిలిచి ఎందుకు వార్తలు రాస్తున్నావు . మళ్లీ వార్తల్లో వస్తే నీ పని చేస్తానని కారూరు వాగు పరిసర ప్రాంతాల్లో కనబడితే నీ పని చేస్తానని బెదిరిస్తున్నారు అని తోటి జర్నలిస్టుల తో చెప్పి బాధపడ్డారు.సమాజంలో ఎన్నో అక్రమాలు అవినీతి ఆరోపణలపై జర్నలిస్టులు వార్తలు రాస్తున్నారు.ఇలా బెదిరించి మీడియా గొంతు నొక్కి హెచ్చరించే వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్ణలిస్టు సంఘాల నాయకులు ఖండిస్తూ ఇసుక తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కల్లేపల్లి గ్రామస్తులకు కోతుల బెడద నుంచి విముక్తి కలిగిస్తున్నా : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** గత కొన్ని సంవత్సరాలుగా రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామంలో ఉన్న కోతులవల్ల గ్రామస్తులు దినదినం భయాందోళనలకు గురవుతు న్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామంలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గెలిచినాక మీ గ్రామంలో కోతుల ఇబ్బందిని తొలగిస్తానని మాట ఇచ్చానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి కోతులను పట్టిస్తున్నానన్నారు. సోమవారం గ్రామానికి వెళ్లి కోతులను పరిశీలించారు. పట్టుకున్న కోతులకు ఆహారం వేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ గ్రామానికి మాటిచ్చినట్లుగా అంగన్వాడి భవనానికి 18 లక్షలు సాంక్షన్ చేపించానని అన్నారు. అలాగే గ్రామంలో కోతుల ఇబ్బంది ఉన్నందున కోతులను లేకుండా చేస్తానని చెప్పినట్లుగా కోతులను పట్టించానని అన్నారు. డబల్ రోడ్డు మాట ఇచ్చినట్లుగా రంగారెడ్డి గూడ గ్రామం నుండి మీ గ్రామం మీదుగా ఈద్గాన్ పల్లి, రాజాపూర్ వరకు రోడ్ శాంక్షన్ చేపించానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున శాంక్షన్ చేశారు. వాటిని పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక ప్రతి గ్రామంలో ఉన్న నిరుపేదలకి అందిస్తామని అన్నారు.

## ప్రెస్‌క్లబ్ ఎవరి జాగీరు కాదు, జర్నలిస్టుల సొత్తు

(మొదటి పేజీ తరువాయి)

జర్నలిస్టుల సొత్తు అని జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐజెయు నాయకులు ఇక్కడి ప్రెస్‌క్లబ్ గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లేనన్నారు. నిన్న జరిగిన ఐజెయు సమావేశంలో ఆ యూనియన్ నేత విరాహత్ అలీ మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ మా యూనియన్‌దే అని మాట్లాడడం తగదన్నారు. మీ యూనియన్‌ది అయితే ఇంతకాలం వేరేవాల్ల దగ్గర తాకట్టు పెట్టారా? అని ప్రశ్నించారు. ఐజెయు నాయకులు చెప్పినట్లు ప్రెస్‌క్లబ్ వారిది అయితే ఆ యూనియన్ నాయకులు డబ్బులు పెట్టి స్థలం కొన్నారా? లేక భవనం నిర్మాణానికి ఎంత డబ్బు ఖర్చు చేశారు. వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఏదైన ఆధారాలు ఉంటే చూపించాలని ఆయన కోరారు. మీరు కొన్న పత్రాలతో రండి బహిరంగ చర్చకు సిద్ధం అని ఆశోక్ సవాల్ విసిరారు. ప్రభుత్వ డైట్ కళాశాల ఆవరణలో ప్రభుత్వం కెటాయించిన స్థలంలోనే ప్రెస్ క్లబ్ నిర్మించడం జరిగింది అన్నారు. మీ యూనియన్‌కు చెందిన కొంతమంది నాయకులు ప్రభుత్వ ఇళ్ళ స్థలాలు, డబుల్ బెడ్‌రూంలు పొంది వాటిని అమ్ముకొని మళ్ళీ తీసుకున్నారు. ముందు వాటిని వాపాస్ చేసి బలిసిన వారికి కాకుండా పేద జర్నలిస్టులకు ఇప్పించండి అని కోరారు. ప్రెస్‌క్లబ్ మీ యూనియన్‌ది అయితే ఇంతకాలం దానిని వేరే వాళ్ళ దగ్గర ఏమైన తాకట్టు పెట్టారా? ఎందుకు కళ్ళు మూసుకున్నారు. అని ప్రశ్నించారు. ప్రెస్‌క్లబ్ నిధులు అన్యక్రాంతం అవుతుంటే నోరు విప్పని వీరు ఇప్పుడు ప్రెస్‌ల గురించి మాట్లాడడం శోచనీయం. ఇక్కడ నిర్మించిన ప్రెస్‌క్లబ్ భవనం అన్ని యూనిన్‌ల జర్నలిస్టులదని గుర్తు చేశారు. 20 సం॥రాల క్రితం ఓకే యూనియన్ ఉండేది. అందరు అందులోనే పనిచేశారు. విలేకరులు అర్జి పెట్టుకోగా అప్పటి కలెక్టర్ ప్రభుత్వ స్థలాన్ని కెటాయించారు. సీనియర్ జర్నలిస్టులు చెందాలు పోగుచేసి ప్రజా ప్రతినిధులచే ఆర్థిక సహాయం తీసుకొని ప్రెస్‌క్లబ్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు అని ఆశోక్ కుమార్ తెలిపారు. అప్పటి నుండి ఇక్కడ ఎవరికి సభ్యత్వాలు ఇవ్వకుండా వారు అన్యాయం చేశారు. ప్రెస్‌క్లబ్ నిధులు ఒక యూనియన్ అధ్యక్షుడి చేతిలో ఉండగా ఏమి చేయలేని చేతకాని నాయకులు ప్రెస్‌క్లబ్ మాదే అంటూ ధీరాలు పలకడం సోచనీయం అన్నారు. ప్రెస్‌క్లబ్ షాపుల అద్దె వసులు చేసుకుంటూ ఆయన కాలయాపన చేస్తుంటే ఒక్కమాట కూడా చెప్పని మీరు నైతిక విలువలు పాటించాలి అన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్‌చే డిపిఆర్ఓ ద్వారా నలుగురు అధికారులతో కూడిన విచారణ కమిటి వేశారు. ఈ కమిటి మంత్రికి, కలెక్టర్‌కు నివేదిక ఇచ్చింది. ఇప్పటి వరకు అతి, గతి లేదు. ఐజెయుకు బదులుగా మరో యూనియన్ నాయకుని చేతిలో ఉన్న నిధులను ఏ విధంగా బ్యాంక్ ఖాతాలో జమచేయిస్తారో విలేకరుల అందరికి తెలియజేయాలని కోరారు. అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ డబుల్ బెడ్రూం ఇళ్ళ విషయంలో కూడా సీనియర్ జర్నలిస్టులకు అన్యాయం చేశారు అని ఆయన విమర్శించారు. టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో హైద్రాబాద్ ప్రెస్‌క్లబ్‌కు 5 కోట్లు నిధులు తెచ్చి సుందరంగా తీర్చిదిద్దిన ఐజెయు నాయకులు మహబూబ్‌నగర్ ప్రెస్‌లకు చిల్లి గవ్వకూడా ఎందుకు ఇప్పించుకోలేక పోయారు అని వాకిట అశోక్ కుమార్ ప్రశ్నించారు. ఐజెయు నాయకుడు ఒకరు కర్నూల్‌లోని బుధవార్‌పేటలో సిపిఐ నాయకుల సహకారంతో ప్లాట్లు పొందుతారు. ఇంకో నాయకుడు 523 సర్వే నెం. పట్టా పొందిన ప్లాట్లు అమ్ముకున్నారు. మరో రాష్ట్ర నేతగా చలామని అవుతున్న ఐజెయు నాయకుడు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంట ఉండి జర్నలిస్టుల డబుల్‌బెడ్రూం ఇండ్ల పట్టాలు దొంగ లీస్టు తయారు చేసి స్థానిక లోకల్ జర్నలిస్టులకు మొసం చేసి నాన్‌లోకల్ వారికి పట్టాలు ఇప్పించింది. వాస్తవం కాదా బహిరంగంగా చెప్పాలన్నారు. మీడియా సమావేశంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు సుందరచారి, ఆరగిద్ద అనీల్ కుమార్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సస్పెండ్ చేయడం సమంజసం కాదు

(మొదటి పేజీ తరువాయి)

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఎలాంటి విప్ జారీ చేయకుండా సస్పెండ్ చేయడం సమంజసం కాదని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 6న జరిగిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అవిశ్వాస తీర్మానానికి హాజరైన బీఆర్ఎస్ కౌన్సిలర్లను సస్పెన్షన్ వేటు వేసిన 5వ వార్డు కౌన్సిలర్ శాంతి రమేష్ నాయక్ , 12వ వార్డు అలివేల గోపాల్, 27వ వార్డు లక్ష్మి దేవమ్మ , 28వ వార్డు మంజుల గోపాల్ లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సస్పెన్షన్‌కు గురైన కౌన్సిలర్లు మాట్లాడుతూ మాకు ఎలాంటి కారణాలు చూపకుండా మమ్మల్ని పార్టీ నుండి ఎలా సస్పెండ్ చేస్తారని వారు పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ , మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి లను ప్రశ్నించారు. అందరికంటే ముందు బీఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ లను అవిశ్వాసం నుంచి దించాలని కాంగ్రెస్ పార్టీతో రహస్య ఒప్పందం చేసుకున్నది మీ పార్టీ కౌన్సిలర్లు కాదా అని అన్నారు. అవిశ్వాస తీర్మానానికి అందరి కౌన్సిలర్ల లాగానే మాకు నోటీసులు అందాయని , అవిశ్వాస సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ నుండి 6గురు కౌన్సిలర్లు హాజరైతే ఏకపక్షంగా 4గురు కౌన్సిలర్లను సస్పెండ్ ఎలా చేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నుండి ఎలాంటి విప్ జారీ చేయకుండా మాకు ఎవరు అవిశ్వాసానికి హాజరు కాకూడదని అధికారికంగా తెలియజేయకుండా మమ్మల్ని పార్టీ నుండి సస్పెండ్ చేయడం మీ అవివేకమని ఎద్దేవా చేశారు. గతంలో జడ్పీ చైర్మన్, ఎంపీపీ లను పార్టీ వీడీన కౌన్సిలర్లను సస్పెండ్ చేయకుండా అక్కడున్న నాయకులు ప్రజాప్రతినిధుల మాటలు నమ్మి మమ్మల్ని సస్పెండ్ చేయడం బాధకరమన్నారు. ఇలాంటి చర్యలు తీసుకోవడానికి కారకులైన వారిని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఓటమికి బలమైన కారణమయ్యారని అన్నారు. చైర్మన్ ఎన్నిక సమావేశానికి ఆరు మంది హాజరైతే అందులో నుండి కేవలం నలుగురు కౌన్సిలర్లను మాత్రమే సస్పెండ్ చేయడం ఆంత్యర్యమేమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ బీ ఫామ్‌పై గెలిచిన కౌన్సిలర్లను వదిలేసి 27వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన లక్ష్మి దేవమ్మ అను నన్ను సస్పెండ్ చేసేందుకు ఎలాంటి అధికారం ఉండదని గుర్తు చేశారు. అప్పుడు పార్టీకి అవసరమైన మేము ఇప్పుడు పనికి రానివారమై సస్పెన్షన్ పేరుతో అవమానించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇలాంటి అజ్ఞాని చర్యల వల్ల పార్టీ కేడర్ నాశనమని అన్నారు. ఓటమి పాలైన మాజీ మంత్రి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మీరు మీ జిల్లా అధ్యక్ష పదవికి, టౌన్ అధ్యక్ష పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లాకలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ఉదయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో సమీకృత ఎన్నికల కంట్రోల్ రూమ్ ను ఆయన తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సీ విజిల్ యాప్ ద్వారా 8 ఫిర్యాదులు రాగా, పరిష్కరించినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 28 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఎన్ జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన 36 ఫిర్యాదులకు 34 ఫిర్యాదులు పరిష్కారమైనట్లు తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఫిర్యాదుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఫిర్యాదును నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంటఈడియం నరేష్ ఎన్ఐసి కోఆర్డినేటర్ హర్షద్ తదితరులు ఉన్నారు.

## డా.మల్లు రవి కుమారుని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**గద్వాల మేజర్‌న్యూస్:** హెూటల్ పార్క్ హయాత్‌లొ డాక్టర్. మల్లు రవి కుమారుని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జెడ్పీ చైర్ పర్సన్ గద్వాల నియోజక వర్గ ఇంఛార్జి సరిత తిరుపతయ్య, ప్రొఫెసర్ కోదండరాం, శివసేన రెడ్డీ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నూతన వధూవరులను ఆశీర్వదించి అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రిసెప్షన్ వేడుకల్లో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి ఉపాధి కూలీకి గాయాలు



**బిజినేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని వట్టెం గ్రామ శివారులోని పెద్ద చెరువులో సోమవారం నల్లమట్టి తీసే పనికి వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చేండా టాక్టర్ ఎక్కి కూర్చున్న కిష్టమ్మ ప్రమాదవశాత్తు కిందపడడంతో టాక్టర్ కాలుపై నుంచి పోవడంతో కాలు విరిగింది. ఆమెతో పాటు ఉన్న మిగతా ముగ్గురు కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. కిష్టమ్మను తోటి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్లు వెంటనే అనుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయిం కాలుకు కట్టు కట్టించారు. టాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ను డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని బాధితులు వాపోతున్నారు. ఈఘట పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితురాలి బంధువులు తెలిపారు.

## కౌకుంట్ల మండల విలేఖరి యాకుబ్‌కు సన్మానం



**కౌకుంట్ల మేజర్ న్యూస్** :కౌకుంట్ల మండలానికి చెందిన సూర్య విలేకరి ఎండీ. యాకూబ్ కు శాలువాతో ఘనంగా సన్మానించిన తుమ్మల నరసింహారెడ్డి మరియు కౌకుంట్ల మండల నాయకులు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొలంలో విత్తును మొలకెత్తించడానికి రైతు తన శ్రమను ఎలా ధారపోస్తాడో, ఒక వార్తను సేకరించడానికి విలేఖరి తన సర్వశక్తులు ఉపయోగిస్తాడు అని వారు తెలిపారు. అదేవిధంగా సూర్య విలేఖరి యాకూబ్‌కు, సూర్య యాజమాన్యనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తుమ్మల నర్సింహారెడ్డి, వెలమ పుల్లారావు, వై. శ్రీనివాస్ రెడ్డి, పాపిగాని ఆంజనేయులు, బడుగుల విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభూ, జయన్న, కొండన్న, కావాలి మహేష్, ఉల్లి నరేష్ ,సురేంద్ర చారి, వెంకటన్న, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క వైన్ షాపులో కౌంటర్ సెల్ అమ్మాల్సిందే

- బెల్ట్ షాపులు, హెూల్సేల్ అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటాం
- వైన్స్ షాపులో అన్ని రకాల మద్యం బాటిళ్లను విక్రయించాల్సిందే
- జడ్చర్ల ఎక్సైజ్ సిఐ విప్లవ రెడ్డి - ధరల పట్టికను ప్రతి వైన్ షాపు డిస్ప్లే చేయాల్సిందేనని స్పష్టం



**బాలానగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అనుమతించిన ప్రతి మద్యం దుకాణాల్లో మద్యాన్ని కౌంటర్ సెల్‌గా అమ్మల్సిందేనని బాలానగర్ మండలంలో బెల్ట్ షాపులను అలాగే హెూల్సేల్ షాపులుగా మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాప్ లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జడ్చర్ల ఎక్సైజ్ విప్లవ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఈ మెరకు బాలానగర్ మండలంలో వైన్ షాప్ లో ఇష్టాను రాజ్యం, బెల్ట్ షాపుల క్రయవిక్రయాలు జోరందుకున్న నేపథ్యంలో పలువురు పాత్రికేయులు జడ్చర్ల సిఐకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్ షాపుల ముందు ధరల పట్టికను డిస్ప్లే చేయాల్సి ఉన్నా ఎవరు కూడా పాటించడం లేదని సి ఐ దృష్టికి పాత్రికేయులు తీసుకెళ్లారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే అక్రమ సిట్టింగ్, అధిక ధరలకు మద్యం అమ్మకాలు తినుబండారాలను విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేశారు. బాలానగర్ మండల కేంద్రంలో ఉన్న సాయి వైన్, కురుమూర్తి వైన్స్ షాపులకు సంబంధించిన మద్యాన్ని హెూల్సేల్‌గా గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా విక్రయిస్తుండడం జరుగుతుందని? తెలిపారు. ఇదే విషయాన్ని స్థానిక వైన్స్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్తే అధికారులకు లేని బాధ మీకు ఎందుకంటూ పాత్రికేయులపై జులుం ప్రదర్శిస్తున్నారు. పాత్రికేయులు తీసుకెళ్లిన విషయాల పట్ల సిఐ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి మద్యాన్ని విక్రయించే వైన్ షాప్ లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కూడా చాలా సీరియస్ గా ఉన్నారని, త్వరలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవ రెడ్డి స్పష్టం చేశారు.

# అక్రమ సంబంధానికి నిండు ప్రాణం బలి

- నమ్మించి వివాహిత గొంతు నులిపి చంపిన నిందితుడు - వెలుగొండ శివారులో వెలుగు చూసిన ఘటన
- పోలీసులకు లొంగిపోయిన నిందితుడు - సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి సీఐ ఎస్ఐలు





**బిజినేపల్లి మేజర్ న్యూస్ :** వివాహేతర సంబంధం మోజులో ఓ యువతిని నమ్మించి తన వ్యవసాయ పొలంలోకి తీసుకెళ్లి గొంతు నిలిపి చంపిన సంఘటన సోమవారం వెలుగొండ గ్రామ శివారులో వెలుగులోకి వచ్చింది ఈ హత్యకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వట్టెం గ్రామపంచాయతీ పరిధిలోగల కల్వకుంట తాండ కు చెందిన మోతి కూతురు చిట్టెమ్మ 28 ఖిల్లా ఘనపూర్ మండలం మామిడి మాడ గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించారు కాగా రెండు సంవత్సరాలు మామిడి మాడ గ్రామంలో ఉన్న కూతురు గర్భం దాల్చిందని అనారోగ్యం కారణం చేత గర్భసంచిని తీసేయడంతో కూతురు ఆమె అల్లుడు రమేష్ లను బిజినేపల్లిలో ఓ ఇల్లు అద్దెకిప్పించి ఉంచారని అదే క్రమంలో బిజినపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ అనే వ్యక్తితో చిట్టెమ్మకు పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసినట్లు తెలిపారు కొద్ది రోజుల తర్వాత శివకుమార్ వేదింపులకు పాల్పడడంతో జడ్చర్లలో నివాసం ఉంచారని అయినా కూడా శివకుమార్ చిట్టెమ్మను ఫోన్లు చేసి వేధించడంతో ఆదివారం ఉదయం వట్టెం గ్రామంలోని తన తల్లి దగ్గరకు వచ్చిందని తల్లి సర్ది చెప్పి జడ్చర్లకు పంపించిందని సాయంత్రము తిమ్మాజిపేటలో ఉన్నానని తన తల్లికి ఫోన్ చేసిందని ఆ తర్వాత ఫోను స్విచ్ ఆఫ్ రావడంతో ఆదివారం ఉదయం అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు వెలుగొండ శివారులోని శివకుమార్ పొలం వద్ద వెతకడంతో శవం కనబడినట్టు తెలిపారు కాగా నిందితుడు చిట్టమను సాయంత్రం తన పొలంలోకి తీసుకెళ్లి రాత్రికి అక్కడే గడిపి గొంతు నులిమి హత్య చేసి పొలంలో ఉన్న పత్తి చెత్త లో దాచిపెట్టి నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లుపోలీసులు తెలిపారు సంఘటన స్థలాన్ని నాగర్ కర్నూల్ డి.ఎస్.పి శ్రీనివాసులు సీఐ కనకయ్య ఎస్సై నాగ శేఖర్ రెడ్డిలు పరిశీలించారు మృతురాలు తల్లి మూతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హత్య కేసును చేధించిన పేట పోలిసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట కేంద్రం లో ఈ నెల 4న అర్ధరాత్రి నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల మేకల మండి దగ్గర ఒక గుర్తుతెలియని వ్యక్తి ని ఎవరో చంపి శవాన్ని కాల్చారు తెలియగా అట్టి శవాన్ని చూడడానికి వచ్చిన మృతుడి తమ్ముడు తన అన్న దాసరి మారుతి శవంగా గుర్తించి నారాయణపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చినాడు దానిని కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచనల మేరకు డిఎస్పి లింగయ్య గారి ఆధ్వర్యంలో సీఐ కే శివశంకర్ వారి సిబ్బందితో విచారణ ప్రారంభించడం జరిగింది ఇట్టి విచారణలో దాసరి మారుతిని ఉప్పరి నర్సింహులు అలియాస్ నజీర్ అనే వ్యక్తి నేరస్థుడు గా గుర్తించారు నేరస్థుడు, మృతుడు దాసరి మారుతి ఇద్దరు తాగిన దగ్గర అయిన గొడవలో మృతుడు నిందితుని వద్దన ఉన్న డబ్బు మరియు మద్యమును గుంజుకొనుటకు ప్రయత్నించగా ఇద్దరి మధ్య గొడవ అయింది ఇట్టి గొడవతో నిందితుడు మృతుడు దాసరి మారుతిని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల ఉన్న మేకల మండి దగ్గరికి తీసుకెళ్లి రాయితో బలంగా తలపై కొట్టి కొట్టి చంపినాడని తర్వాత అప్పుడు నింధితుడు నజీర్ చొక్కా పై రక్తపు మరకలు ఎక్కువగా పడటంతో దానిని అక్కడే మృతదేహం పై పడవేసి తన దగ్గర అగ్గిపెట్టెతో నిప్పంటిచ్చినాడని ఆ తర్వాత కేవలం ప్యాంటు తోనే తన ఇంటికి వెళ్లిపోయాడని ఈరోజు నిందితుని పట్టుకున్నాక అతని ఇంటి వద్ద నుండి హత్య చేసిన రోజు అతను వేసుకున్న రక్తపు మరకలు కలిగిన ప్యాంట్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితునికి తల్లిదండ్రులు తోబుట్టువులు ఎవరూ లేరని తెలిసింది చిన్నతనంలోనే తండ్రి మరణించగా గత కొద్దికాలం తల్లి కూడా మరణించింది దాంతోని ఇతను జల్సాలకు అలవాటు పడి, గతం లో దొంగతనాలు చేసి జైలుకు కూడా వెళ్లి వచ్చినాడు ఇతని పై నారాయణ పేట పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ కూడా కలదు అని పోలసులు తెలిపినారు ఇట్టి కేసు ను చేదించడం లో కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించారు.









## గతంలో అయిన ఇప్పటికైనా మాదిగలను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ

### - కాంగ్రెస్ నాయకులు బి.ఆర్ ఇమ్మానుయేలు



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.ఆర్ ఇమ్మానుయేలు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు వ్యవసాయ భూములు ఇచ్చి ఆదుకోవడం జరిగింది. ఇంతే కాదు మాదిగలకు ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టి ఇవ్వడం జరిగింది. ఉచిత కరెంటు ఇచ్చింది.కాంగ్రెస్ పార్టీ మాదిగల పై దాడులు జరుగుతే ఎస్సీ ఎస్టీ ఆక్ట్ చట్టం కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అమలు చేయడం జరిగింది. మాదిగలను మాలలను గిరిజనులను ఇతర వెనుకబడిన కులాలను గతం నుండి ఇప్పటివరకు అన్ని విధాల ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ ఈ మధ్యలో కొంతమంది నాయకులు తమ స్వార్థ లాభాల కొరకు కలిసిమెలిసి ఉంటున్న మాదిగ మాలలను విడగొట్టడానికి ప్లాన్ చేస్తూ మతోన్మాద పార్టీ అయినా బిజెపి పార్టీకి ఓటు వేయమని వత్తాసు పలుకుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ లో పది సంవత్సరాలలో మాదిగలకు ఒరిగిందేమి లేదని ఎద్దేవా చేశారు. కనుక కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీ భ్యర్థిగా బలపరిచిన. మల్లు రవి కి ప్రతి మాదిగ బిడ్డ ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాం.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శేరిపల్లె గ్రామానికి చెందిన ఉప్పరి చీర్ల నారమ్మ నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగామండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు లిబీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లిచిన్న గౌడు, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జే ఆశన్న, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లిఈరపాగా కురుమన్న, నాగసానిపల్లె గ్రామ కాంగ్రెస్ నాయకులు పరశురామ్, కిరణ్ కుమార్ మరియు శేరుపల్లె గ్రామ నాయకులు కురుమన్న, బాలన్న, వెంకటన్న, మరియు గ్రామ యువ నాయకులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేత సుశీల రాజ్



**వెల్దండ :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తండా కు చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు వడ్త్యవత్ సుశీల రాజ్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో బడంగ్పేట్ గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో సీఎంను కలిసిన గిరిజన నాయకులు ఆయనకు గిరిజన సంప్రదాయం మాలను ధరింపజేశారు పూలమాల శాలలతో సన్మానించి వినతిపత్రం అందజేశారు. బడంగ్‌పేటలో గిరిజన కమ్యూనిటీ హాలు, బంజారా భవన్ నిర్మించాలని కోరారు. బడంగ్పేట్ గిరిజన సేవా సంఘం ఉపాధ్యక్షుడు బాజీ సింగ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి రామదాసు నాయక్, సంయుక్త కార్యదర్శి రాములు నాయక్, కోశాధికారి నాగేశ్వరరావు, గోవర్ధన్ నాయక్, ఇందల్ పవర్ మంగబాయి, జ్యోతిబాయి, సుజాత బాయి ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మణిగిల్ల గ్రామ నివాసి అయిన “గొల్ల చిన్న రాములు ఆదివారం ఆకస్మికంగా మరణించాడు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు మేరెడ్డి తిరుపతి రెడ్డి ద్వారా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తక్షణమే స్పందించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, గొల్ల రాములు, బోడి కృష్ణ, మండ్ల రాములు, మద్దిరాల నరసింహ రెడ్డి, మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. చిన్న రాములు మృతి చెందడంతో మణిగిల్ల యాదవ సంఘం తరపున రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### - విధులకు అనధికారికంగా గైర్హాజరయితే కఠిన చర్యలు, సమయపాలన పాటించాలి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మొదటి, రెండోవ అంతస్తుల గల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కో శాఖ వారీగా అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యా లయంలో సమగ్ర శిక్ష కార్యాలయ సూపరిండెంట్ సుజాత అనధికారికంగా విధులకు గైరుహాజరు కావడాన్ని గమనించిన కలెక్టర్, సదరు ఉద్యోగికి మెమో జారీ చేయాలని కలెక్టరేట్ అధికారి బాలరాజ్‌ను ఆదేశించారు. డిఎంహెచ్ఓ, ఉద్యాన శాఖ, డీపీఓ, డీటీడబ్ల్యుఓ, డీఎస్ఓ, డీఈఓ, డి ఎం సివిల్ సప్లై, మిషన్ భగీరథ, డీసీఓ, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, తదితర శాఖలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లో సిబ్బంది గైర్హాజరు, ముందస్తు అనుమతి సమయపాలన తీరును గమనించారు. సమయపాలన పాటిస్తూ, శ్రద్ధగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనధికారికంగా కార్యాలయాలకు సిబ్బంది గైర్హాజరైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యాలయాలతో పాటు, పరిసరాలన్నీ పరిశు భ్రంగా ఉండేలా చూసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట సిపిఓ భూపాల్ రెడ్డి, కలెక్టరేట్ డిటి బాలరాజ్, పిఎస్ ఖాజా తదితరులు ఉన్నారు.

## కందికొండ రామస్వామి ఆశయాలను కొనసాగిస్తాం : సిపిఎంజిల్లా కార్యదర్శి పర్వతాలు




**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ కందికొండ రామస్వామి ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు సోమవారం జిల్లా కార్యాలయంలో కందికొండ రామస్వామి 18వ వర్ధంతిని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని ఈ ప్రాంతంలో నిర్మించడంలో కీలకపాత్ర పోషించాడని ఉన్నారు కొరియర్గా పనిచేస్తూ అనేకసార్లు జైలు పాలు అయ్యారని అన్నారు దాదాపు 20 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా ఉన్న మచ్చలేని నాయకునిగా రామస్వామి గారు నిలిచారని అన్నారు నాగర్ కర్నూల్ పట్టణ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు ఆయన ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు చేశాడని అన్నారు నాగర్ కర్నూల్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టును నిర్మించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన వేసిన పునాదులే నేడు పార్టీ అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు నాగర్కర్నూల్ ప్రాంతంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే రామస్వామి గారికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి యాదయ్య నాయకులు మోహన్ నరసింహ వెంకటస్వామి లింగం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ బాధితులకు అండగా సైబర్ వారియర్స్ - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

### - ప్రతి పోలీస్ స్టేషన్‌లోని ఒక సైబర్ వారియర్‌కి సెల్‌ఫోన్, సిమ్ కార్డ్ కేటాయింపు



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ల వారిగా ఒక్కొక్కరి చొప్పున సైబర్ వారియర్స్ కు సెల్ ఫోన్, సిమ్ కార్డ్ కేటాయించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ తో సమావేశమై జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నా తీరు, నమోదైన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంటు, పోగొట్టుకున్నా అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యలపై వారిని అడిగే తెలుసుకొని వారికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరానికి గురైన బాధితులకు త్వరగా సేవలందించేందుకు సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ అందజేసి సైబర్ వారియర్స్ కు అండగా ఉండాలని తెలియజేశారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్కు గాని (www.cybercrime.gov.in) ఎన్సిఆర్బి పోర్టల్ లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ గాని సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిని సైబర్ వారియర్స్ కు తెలియజేయడం జరిగిందని, పూర్తి అవగాహనతో కోర్టు ద్వారా వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. సైబర్ వారియర్స్ మీకు ఇదివరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వారికి వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని తెలియజేశారు. ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా తస్మాత్ జాగ్రత్త గా ఉండాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఎస్.ఐ సునిత, జిల్లా సైబర్ సెల్ వారియర్స్ పాల్గొనడం జరిగింది.

## 14వ తేదీన చలో జడ్చర్ల - మదారి కురువ.మదాసి కురువ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** ఈనెల 14వ తేదీన డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జడ్చర్లలో మదాసి కురువ/ మదారి కురువ (ఎస్.సి.) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగు బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు సోమవారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. సంఘం నాయకులు రాజగిరి వెంకటేష్ మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల్లో సీరియల్ నెంబర్ 30లో ఉన్న మదాసి కురువ/ మదారి కురువలకు వెంటనే కుల పత్రాలు జారీ చేయాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా అణగారిన ఎస్సీ ఉపకులాలకు న్యాయం జరగకపోగా కనీసం కుల పత్రం కూడా పొందక పోవడం బాధాకరం అన్నారు. మాదాసి కురువలు గొర్రెల కాపరులుగా రాష్ట్రమంతా సంచార జీవనం చేస్తూ చదువు లేక రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ లు వారికి అందకపోవడం వల్ల అత్యంత వెనుకబడిన వర్గంగా వాళ్ళ బ్రతుకులు వెళ్ళదీస్తున్నారని అన్నారు. వారికి విద్య లేకపోవడం వల్ల రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులు కూడా తెలుసుకోలేని దీన స్థితిలో ఉన్నారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఈనాటికీ కొన్ని కులాలకు అందకపోవడం వల్ల ఆ కులాలు అంతరించే ప్రమాదం ఉందని తెలిపారు.కుల పత్రానికై చేసిన దరఖాస్తులను పూర్తిస్థాయి విచారణ చేయకనే తిరస్కరించు విధానం ఆపాలన్నారు. ప్రస్తుతం ఉన్న కుల పత్రాలు జారీ అధికారం ఆర్డీవో స్థాయి నుండి ఎమ్మార్వో స్థాయికి బదిలీ చేయాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు కే వేణుగోపాల్, తిక్కన్న బంగారి పర్వతాలు, పడిశిమి శివ, రాజగిరి విష్ణు, ఎల్కచేను కృష్ణ, వలపట్ల శ్రీనివాస్, ఎల్కచేను లింగం, చెరుకుపల్లి శివ నిరంజన్, ఎల్కక చేను జగన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శక్తి పీఠంలో ఉగాది ఉత్సవాలు, పురస్కారాల ప్రధానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మఠ మూలమహాసంస్థానం నందు నేడు ఉగాది పండగ సందర్భంగా ఉత్సవాలు జరుగునాని అలాగే శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్‌చే పంచాంగ శ్రవణ కార్యక్రమము, తదనంతరం భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించబడును. సమాజములో ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక, సేవా విభాగములలో విశిష్ఠ సేవలందించిన ప్రముఖులకు శక్తిపీఠంఆధ్వర్యములో ఉగాది పర్వదినమున ఉగాది పురస్కారములను ప్రదానం చేయబడును. కావున ఇట్టి ఉత్సవాలకు సకుటుంబ, సపరివార, బంధుమిత్ర సమేతంగా విచ్చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని శక్తి పీఠం ట్రస్టు సభ్యులు కొరినారు.

# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది



**ధరూర్ మేజర్ న్యూస్.** ఉగాది పండుగ ఎందుకు జరుపుకుంటారు? ఆరోజు పాటించాల్సిన నియమాలు ఏంటి? ఉగాది ఎందుకు జరుపుకుంటారు? ఆరోజు చేయాల్సిన పనులు ఏంటి? పంచాంగ శ్రవణం ఎందుకు చేస్తారు అనే విషయాల గురించి చక్కగా వివరించడం జరిగింది. ఉగాది ఎందుకు జరుపుకుంటారు? కల్ప ఆరంభము యుగ ఆరంభము అయిన రోజు యుగాదిగా చెప్పబడింది. యుగాది రోజునే బ్రహ్మ ఈ సృష్టిని ఆరంభించినట్లుగా శాస్త్రాలు తెలియచేసినట్లు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, పంచాంగకర్త తెలిపారు. ఉగాది పండుగ జరుపుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ఈ పండుగ ప్రాశస్త్యం ఏంటి? ఈ సృష్టి యావత్తు బ్రహ్మదేవుడు తన భూత సృష్టిని ప్రారంభించిన సృష్ట్యాది నుంచి లేక కలియుగం ప్రారంభం మొదలు నుండి గాని పంచాంగాలలో లెక్కించటం వాడుకగా వస్తున్న ఆచారం. ఈ బ్రహ్మ సృష్టిలో ప్రళయం అయిపోయిన తరువాత తిరిగి ఆరంభించే ఆధ్యాయాన్ని బ్రహ్మ కల్పం అని అంటారు. ఈ ప్రారంభకాలాన్ని కల్పాది అని వ్యవహరిస్తారు. ప్రతీ కల్పంలోను మొదట వచ్చే ఆది సమయమే ఉగాది పండుగ. దీని గురించి సూర్య సిద్ధాంతము అనే జ్యోతిష్య గ్రంథంలో స్పష్టంగా చెప్పారు. నాటి నుండి నేటి వరకు ఈ పద్ధతినే అనుసరిస్తూ ప్రతీ తెలుగు సంవత్సర ఆరంభదినం నాడు మనం ఉగాది పర్వదినం జరుపుకునే ఆచారం ఏర్పడిందని చిలకమర్తి తెలిపారు. యుగాది అనేది సంస్కృత పదం. ఉచ్చారణ బేధం వలన ఉగాది అనే తెలుగు మాట ఏర్పడినది. చైత్రేమాసి జగద్బ్రహ్మ ససర్జ ప్రథమే అహని వత్సరాదౌ వసంతాదౌ రసరాద్యే తథైవచ తెలుగు సంవత్సరం చైత్రం నుండి శిశిరం వరకు ఆరు రుతువులుగా విభజించారు. సంవత్సరం పొడవునా అనేక ఒడిదుడుకులు అనుభవించిన ప్రకృతిలో చెట్లు శిశిర రుతువులో ఆకులు రాల్చి జడత్వాన్ని పొందుతాయి. చైత్ర మాసంలో కొత్త చిగురు తొడిగి చైతన్యవంతంగా కనిపిస్తాయి. ఈ విధంగా ప్రకృతిలో సంభవించే నూతన వత్సరం చైత్ర మాసం. అందుకే ఈ మాసారంభానికి ఉగాది అని పేరు వచ్చినదని తెలిపారు.

**ఉగాది రోజు ఆచరించాల్సిన నియమాలు :** ఉగాది పర్వదినాన అభ్యంగనము, పుణ్యకాల సంకల్పం, ఉగాది పచ్చడి సేవనం, ధర్మకుంభం, సృష్టి క్రమవర్ణన, కల్పాది వైవస్వత మన్వంతర వివరములతో కూడిన పంచాంగ శ్రవణం అనే ముఖ్యమైన విధులను అనుసరించవలసి ఉంటుంది. సూర్యోదయానికి పూర్వమే నువ్వుల నూనె తలకి పట్టించి ఉసిరి కాయ, పెసరపిండి, పసుపు, భావపంచాలు, కచ్చూరాలు మొదలైన వాటిని ఉపయోగించి శిరస్నానం చేయాలి. ఈ దినం వేడినీటి స్నానం శ్రేష్ఠం. అనంతరం తిలకం దిద్దుకుని, నూతన వస్త్రములు ధరించి సంకల్పం చెప్పుకొనవలెనని ధర్మసింధువు తెలియచేస్తోంది. సూర్యోదయానికి ఒక ముహూర్తకాలం (20 నిమిషాలు) మాత్రమే పాడ్యమి ఉన్నా సరే ఆ రోజునే పండుగ సందర్భ సంకల్పం చెప్పుకొని ప్రారంభించాలి. సూర్యునికి అర్ఘ్యం, దీపం, ధూపం, పుష్పాంజలి సమర్పించాలని చిలకమర్తి తెలియచేసారు. ఈ సంకల్పములో ముఖ్యమైన దేశము, కాలము ధ్యానించి, బ్రహ్మ సృష్టి సంకల్పం యొక్క సంకల్ప సిద్ధిని ధ్యానించి, మనము తలపెట్టిన కార్యక్రమాలకు శుభఫలితాలు ఇవ్వాలని కోరుకుంటారు. హైందవ సంకల్ప మంత్రాలకు అత్యంత ప్రాముఖ్యత ఉంది.

**ఉగాది పచ్చడి విశిష్టత :** ఈ సాంప్రదాయ కృత్యములో ముందుగా స్మరించే శ్వేత వరాహ కల్పం అనబడే ఈ బ్రహ్మకల్పము యొక్క సంకల్పము. ఇది పంచాంగ గణితమంతటికీ ఆధారభూతమైనది. అత్యంత ముఖ్యమైన కార్యక్రమం ఉగాది పచ్చడి స్వీకరణ. దీనిని పరగడుపునే స్వీకరించాలి. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. తీపి, వగరు, చేదు, కారం, పులుపు, ఉప్పు వంటి షడ్రుచులు కలసిన ఉగాది పచ్చడి మనం సొంతం. ఈ పచ్చడి తయారుచేసుకోవటానికి చెరకు, మామిడికాయలు, వేప పువ్వు, అరటి పళ్ళు, లవణం, చింతపండు, బెల్లం, పచ్చిమిరప మొదలైనవి వాడతారు. చూత కుసుమము, అశోక చిగురులు కలిపి సేవించే సాంప్రదాయము మనకు ఇప్పటికీ కనిపిస్తూ ఉంటుందని తెలిపారు.

**ఉగాది రోజు ఏం చేయాలి? :** రానున్న రోజులలో పూర్ణ మనోరథ సిద్ధి, సకల సౌభాగ్యాలు కలుగుతాయనే సంకల్ప బలంతో పంచలోహాల పాత్రగాని, మట్టికుండగాని కలశముగా తీసుకోవాలి. సుగంధ జలము, చందనం, పుష్పాక్షతలు వేసి ఆవాహనచేసి పుణ్యాహ మంత్రములతో బియ్యము పోసిన ఒక పళ్ళెములో కలశము ఉంచి నూతన వస్త్రము చుట్టి ఉపరి భాగమున నారికేళము ఉంచి, కుంకుమ, పసుపు చందనములు సమర్పించాలి. దీన్ని పురోహితునకు గాని, గురువునకు గాని లేక గుడిలోని ఇష్టదైవమునకు గాని దానమిచ్చి వారి ఆశీర్వాదములు పొందాలి. దీనినే ధర్మఘట దానం లేక ప్రపాదానం అంటారు. ఈ విధి నేటికీ పల్లెలలో ఆచరిస్తున్నారని తెలిపారు.

**పంచాంగ శ్రవణం ఎందుకు చేస్తారు? :** మహాపర్వదినాలైన కల్పాది తిథులు, మన్వంతర తిథులు, దశావతార పుణ్య తిథులు మొదలైనవి ఉంటాయి. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ మొదలైన 5 అంగముల కలయికను పంచాంగం అంటారు. ఈ విధమైన పంచ అంగముల శ్రవణము వలన భవిష్యత్తులో మనకు రానున్న విశేషాలు, పండుగలు, గ్రహణాలు, వర్ష వివరాలు, కాల నిర్ణయాలు, ఆ సంవత్సరంలో సాగే ధరవరలు, వర్షపాతములు మొదలైనవి తెలుసుకోవడం జరుగుతుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, పంచాంగకర్త తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మండల కేంద్రమైన కోయిల్ కొండలో పెద్ద మజీద్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి .రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు మనోజ్ కుమార్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, బ్యాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ్ కుమార్, రాజు నాయక్, రాము నాయక్, జగన్ గౌడ్, రామస్వామి, నాగరాజ్, వై రాజు గౌడ్, విక్రమ్ గౌడ్, దస్తగిరి, కొండారెడ్డి, జావిద్ , కిష్టప్ప, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలి : అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలను అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను వైద్యాధికారులతో కలిసి అదనపు కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఈ కరపత్రాలను ప్రజలకు అందజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర అవసరమైన మందులను కొరత లేకుండా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పి గుణశేఖర్, ఇన్చార్జి డిఎంహెచ్వో డాక్టర్ శశికళ, డిఆర్డిఓ నర్సింగ్ రావు, ఆర్డీవో రామచందర్, డిపిఓ వెంకట్ రెడ్డి, డాక్టర్ సుమిత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఎండలు తీవ్రంగా ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో నీ ప్రధాన కూడళ్ళు, జనాలు ఎక్కువగా కలిసే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, వేసవిలో తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించారు. పట్టణానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు ఎండ తీవ్రతకు తాగు నీటి కొరకు అల్లాడుతుంటారని అలాంటి వారికి చల్లని శుభ్రమైన తాగు నీరు అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి శుద్ధమైన తాగు నీరు ఇవ్వాలని సూచించారు. అందుకు స్థలాలు గుర్తించి వెంటనే అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రజలకు నల్లాల ద్వారా సరిపడా తాగు నీరు అందించాలని ఎక్కడైనా తాగు నీటి సమస్యలు ఉంటే వెంటనే అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి నల్లా ద్వారా నే తాగు నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసరము అయితే తప్ప తప్పని పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా తాగు నీరు అందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కొత్తకోట, అమరచింత, పెబ్బేరు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## గోవిందా..కురుమతి వాసా గోవిందా..



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** పల్లె ప్రజల ఆరాధ్య దైవముగా కొలువబడుతూ, శ్రీ వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా పిలవబడుతున్న శ్రీ కురుమూర్తి ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఉగాది అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు సోమవారం ఉదయానికి కురుమూర్తి కొండకు చేరుకున్నారు.కొండ దిగువ నుంచి కొండపై గల స్వామివారి సన్నిధి వరకు భక్తులు క్యూ లైన్ లలో బారులు తీరి దేవదేవుడిని భక్తులు దర్శించుకున్నారు.భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.శ్రీ లక్ష్మీ దేవి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఉద్దాల మండపంలో స్వామివారి పాదుకలను తాకి భక్తులు పరవశించి పోయారు.ప్రతి ఏటా ఉగాది అమావాస్య రోజున హైదరాబాదుకు చెందిన కురుమ వాస్తు వాస్తవ్యులు బాయికాడి చెన్నప్ప, బాయికాడి బుచ్చప్ప, నామాల రమేష్, నామాల రాము లు భక్తులకు ఉచిత అన్నదానం చేశారు.వీరు గత 15 సంవత్సరాలుగా ఉగాది అమావాస్య రోజున భక్తులకు ఉచిత అన్నదానాన్ని చేస్తున్నారు. వేసవి దృష్టిలో ఉంచుకొని దేవస్థానం వారు జాతర మైదానంలో భక్తులు సేద తీరేందుకు షామియానాలను ఏర్పాటు చేశారు.

## విజయం సాధించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి సారించాలి

### - ఎస్వీఎంఆర్ కళాశాల కరస్పాండంట్ ఎస్ఎస్ రామారావు




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి సారించాలి అని ఎస్వీఎంఆర్ కళాశాల కరస్పాండంట్ ఎస్ ఎస్ రామారావు విద్యార్థులకు సూచించారు. సోమవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని ఎంబీ గార్డెన్ లో ఎస్ ఎస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటలు పాటలు నాటకాలు డాన్సులతో ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, హార్డ్‌వర్క్‌తో చదివితే అతి చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించవచ్చని ఆయన అన్నారు. ముఖ్యంగా ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని కళాశాల కు,మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ చాంద్‌పాషా, ప్రిన్సిపాల్ నాగరాజు, చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య ప్రత్యేక పూజలు



**గోపాలపేట మేజ ర్ న్యూస్ :** గోపాలపేట మం డల కేంద్రం లోని గంటా మఠం లింగేశ్వర ఆల యంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అభిషేకాలు చేశారు పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొన్నారు గోపాల్పేట గ్రామం తో పాటు చుట్టుముట్టు గ్రామాలు వనపర్తి ఎదుట్ల తాడిపర్తి బుద్ధారం హైదరాబాదు నుండి భక్తులు వచ్చి పూజలో పాల్గొన్నారు ప్రతి అమావాస్యకు ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పూజారులు గంటా మఠం విశ్వం గిరిజా శంకర్ మల్లికార్జున్ సాయి చరణ్ తదితరులు ఉన్నారు అదేవిధంగా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి - అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే సార్వత్రిక ఎస్ ఎస్ సి, ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గద్వాలలోని మొత్తం ఐదు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నందున అక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు, ఇతర మౌలిక వసతులు కల్పించాలన్నారు. పోలీస్ బందోబస్తుతో పాటు, ఆ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ గుణశేఖర్, డిఎస్పి సత్యనారాయణ, ఆర్డీవో రామ్ చందర్, ఇంటర్ నోడల్ అధికారి హృదయ రాజు, ఇన్చార్జి డిఈఓ ఇందిర, డిఎంహెచ్వో శశికళ, డిఆర్డిఓ నర్సింగరావు, డిపిఓ వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరాలయంలో అమావాస్య వేడుకలు



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరాల యంలో అమావాస్య వేడుకలు వైభవంగా జరి గాయి .సోమవారం అమా వాస్య సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున 4:30 గంటలకు మహాన్యాసపూర్వక అభిషేకం నిర్వహించారు.అమావాస్య ను పురష్కరించుకుని పలువురు భక్తులు స్వామివారికి అభిషేకం చేయించి మొక్కలు చెల్లించు కున్నారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, భజన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం 1:00 గంటకు మహా మంగళహారతీ అనంతరం దండె రత్నమ్మ ,బస్వరాజ్ దంపతులు కుటుంబ సభ్యులు అన్నదాన కర్తలుగా కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ కార్యక్రమంలో లో ఆలయ అర్చకులు సిద్దిరామయ్య స్వామి, ఆలయ కమిటీ సభ్యులు చిన్న కృష్ణయ్య, పోలేపల్లి అనంత కుమార్ ,బి.శ్రీనివాసులు, నారాయణరెడ్డి ,వి.అంజయ్య, సివి.నాని, తిప్పిరెడ్డి ,బి. నాగరాజు ,సివి.ప్రవీణ్, గుడిగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత యూపీఎస్సి కోచింగ్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2024 -25 విద్యాసంవత్సరానికి గాను యూపీఎస్సి సీఎస్ఏటి-2025 పరీక్ష కోసం100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి యం. ప్రసాదరావు ప్రకటనలో తెలిపారు. మెదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగలరని, మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన వుంటుందని, రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళ అభ్యర్థులకు 33.33% సీట్లు మరియు అన్ని రిజర్డు కేటాగిరిలలో వికలాంగులకు 5% సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని సాధారాణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటి అభ్యర్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బుద్దిస్ట్, మరియు పార్సీలు) మార్చ్ 15 నుండి ఏప్రిల్ 22 వరకు ఆన్లైన్ వెబ్సైట్ టిఏమారీఎస్టీతెలంగాణ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరు. పరీక్ష తేది ఏప్రిల్ 28న (ఆదివారం) సమయం: ఉదయం 10-30.ని.ల నుండి మద్యాహ్నం 12-30.ని.ల వరకు జిల్లా కేంద్రములోగల మైనారిటీస్ రెసిడెన్సియల్ పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. కావున ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరని తెలియజేయనైనది. మరిన్ని వివరాలకు 040 - 23236112 నెంబర్ లేదా వెబ్ సైట్ లో గాని సంప్రదించగలరు అని తెలిపారు.

## జూ కళాశాలల్లో అడ్మిషన్ లకై విద్యార్థులకు ఉచిత తరగతుల ఎర

### - బ్రిడ్జ్ కోర్సు నిర్వహిస్తే జూ కళాశాలలపై చర్యలు - డిఐఈఓ

**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులను ఆకర్షించి అడ్మిషన్లను పెంచుకోవడానికి బ్రిడ్జి కోర్సు, ఫండమెంటల్ కోర్సు నిర్వహిస్తామని విద్యార్థులకు నిత్యం కళాశాల యాజమాన్యాలు ఫోను చేసి తరగతులకు హాజరుకావాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు. బ్రిడ్జి కోర్సు ఉచిత తరగతులపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డా శ్రీధర్ సుమన్ స్పందిస్తూ, జూనియర్ కళాశాలలో ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడం ,బ్రిడ్జ్, ఫండమెంటల్ తరగతులు నిర్వహిస్తే కళాశాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాల రెన్యువల్ కూడా క్యాన్సల్ చేస్తామని కళాశాల యాజమాన్యాలను హెచ్చరించారు. ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాలకు అనుగుణంగా కళాశాల యాజమాన్యాలు నడుచుకోవాలని అన్నారు. బోర్డు ఉత్తర్వులను బేకాతరు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల తీరు మారాలి. జూనియర్ కళాశాలలో తమ కళాశాలలో అడ్మిషన్లు పెంచుకోవడానికి నిర్వహిస్తున్న కార్యక్రమం తప్ప విద్యార్థులకు ఈ బ్రిడ్జి, ఫండమెంటల్ తరగతులు ఏ రకంగా ఉపయోగపడని విశ్లేషకులు అంటున్నారు. ఉచిత తరగతుల పేరుతో అడ్మిషన్లు పెంచుకోవడానికి తమ కళాశాలలో ఉనికిని చాటుకోవడానికె తప్ప విద్యార్థులకు ఈ తరగతులతో ఒరిగేదేమీ లేదు. అధికారులు ప్రత్యేక తరగతులు బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్న కళాశాలలపై తగు చర్యలు తీసుకోవాలి.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సహోదరులకు ఎఐసిసి కార్యదర్శి రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ గౌరవ డాక్టర్ శ్రీ జిల్లెల చిన్నారెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మసీదులో ముస్లిం సోదరులు మత పెద్దలతో పాటు కలసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అతి పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సహోదరులందరికీ ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమారి గోవిందు,ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్, రామచంద్ర, ఎస్సీ సెల్ శీను, శ్రీరంగాపూర్ మండల రైతు కమిటీ అధ్యక్షుడు రాములు యాదవ్, తిరుపతయ్య, రామరాజు,మైనార్టీ మండల అధ్యక్షుడు ఆఫిస్, మండల యువ నాయకులు గంగాధర్, జానంపేట ఇమ్రాన్, శివ, సొప్పరి రమేష్ సోషల్ మీడియా, మద్దిలేటి, పాష,నవీద్, ఎండి ఖాదర్,అస్లాం, పెబ్బేరు మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,టాన్ అధ్యక్షుడు వెంకటరాములు,బిసి సెల్ ఉపాధ్యక్షుడు సహదేవుడు.,మాలపల్లి కృపాకర్ రెడ్డి, విజయ్ గౌడ్, రణధీర్ రెడ్డి,భాను ముదిరాజ్,జానంపేట మహేష్. వనపర్తి జిల్లా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్ సోషల్ మీడియా జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్, ఐబ్ ఖాన్, సింగిల్ విండర్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, ఎస్సీ సెల్ భీమన్న,కురుమయ్య, ఈశ్వరయ్య, శ్రీనివాసులు,జశ్వంత్, జానంపేట నరసింహ, ఎండి కుమార్, తాటిపాముల రంజిత్, ఎస్సీ సెల్ కోసి అధికారి, ఆడే వెంకటయ్య, ఆంజనేయులు, బొయ్యశివ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ వితరణ




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్ ను జిల్లా కేంద్రంలో ని హౌసింగ్ బోర్డుకాలనీ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి, ముఖ్యఅతిథిగా వచ్చినమాజీ గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేసారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ దేవాలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు భక్తుల సౌకర్యం కోసం నీటి నిల్వ కొరకు వాటర్ ట్యాంక్ ను అందజేశామని, దేవాలయాలు, పాఠశాలలు ఇంకా ప్రజల సేవ కోసం పనిచేస్తున్న ఏ ఇతర సంస్థ కయినా వాటర్ ట్యాంకర్స్ అవసరం ఉంటే లయన్స్ క్లబ్ సభ్యులను సంప్రదించాలని కోరారు. క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ నేను అధ్యక్షునిగ భాద్యతలు తీసికొన్నప్పటినుండి ఈరోజు వరకు సుమారు 20 వాటర్ ట్యాంకులు పట్టణం మరియు పరిసర ప్రాంత పాఠశాలకు పంపిణీ చేసామని తెలిపారు.కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మాజీ గవర్నర్ రాధా కృష్ణ తో పాటు మాజీ అధ్యక్షులు దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, ప్రేమకుమార్ రెడ్డి లు మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు మలిశెట్టి నర్సింహ, కోశాధికారి బాలకృష్ణ మరియు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన పూజారి %చీ% అశోక చార్యులు గారు పాల్గొన్నారు.

## మదారి కురువ, మదాసి కురువ గోడ పత్రిక ఆవిష్కరణ : నాయకులు కుర్వ శ్రీను, సత్యయ్య, అల్లె శ్రీను



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** ఈనెల 14వతేదీ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జడ్చర్లలో మదాసి కురువ మదారి కురువ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభకు మదాసి కరువ మదారి కురవలు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా నియోజకవర్గ అధ్యక్షులు కుర్వ శ్రీను, సత్యయ్య, అల్లె శ్రీను కోరారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలో వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మదాసి కురువ మదారి కురువ అయిన మాకు వెంటనే కుల పత్రాలు జారీ చేయాలి, మదాసి కురువ మదారి కురువ లకు కురుబ,కురుమ బిసి బి కుల పత్రాలు జారీతో చేయు కుల మార్పిడి ఆపాలి. కుల పత్రానికై చేసిన దరఖాస్తులను పూర్తిస్థాయి విచారణ చేయకనే తిరస్కరించు విధానం ఆపాలన్నారు. ప్రస్తుతం ఉన్న కుల పత్రాలు జారీ అధికారం ఆర్డీవో స్థాయి నుండి ఎమ్మార్వో స్థాయికి బదిలీ చేయాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుర్వ శ్రీను, సత్యయ్య, అల్లె శ్రీను, తక్కెనపల్లి రాజు, చుక్క మల్లయ్య,ఆవ రములు, రమేష్,మేకల శ్రీను,సున్నపు జంగయ్య,అల్లె మల్లేష్,సున్నపు శ్రీను,కడల ఆంజనేయులు,గోపాల్,మొటే నగేష్, ఆల్లె మధు,పాలుకొండ నవీన్,అల్లె వినోద్, సున్నం జంగయ్య, పాలుకొండ కుమార్,మహేష్, అలువల విరస్వామి,నందిగామ వెంకటేష్, మోటే సత్యం, మల్లయ్య,సున్నపు శ్రీను, చుక్క మల్లేష్,కార్తీక్, అవ మల్లయ్య,అల్లే శ్రీశైలం, సున్నపు యాదయ్య,గజ్జి ఆంజనేయులు,వివిధ గ్రామాల కుల సంఘాల నాయకులు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఒప్పంద అధ్యాపకులపై వేధింపులు తగదు : పీయూ ఒప్పంద అధ్యాపకుల సంఘం



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులు ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్ , రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి లను పరిపాలన భవనం లో సోమవారం కలిసి ఫార్మసీ కాలెజీ ప్రిన్సిపాల్ డెప్యూటేషన్ మీద వచ్చి ఒప్పంద అధ్యాపకులను ఉద్దేశపూర్వకంగా వేధిస్తుందని పిర్యాదు చేసారు. ఆఫ్ట్రాల్ కాంట్రాక్టు అని, విడులనుండు తొలగిస్తామని, ప్రతి సెమిస్టరు కు సిలబస్ మార్పిస్తున్నారని, ఇతర అదనపు డ్యూటీ లు ఫ్లైయింగ్ స్క్వాడ్ మరియు సిట్టింగ్ డ్యూటీ లకు అనుమతించరని, ప్రశ్నిస్తే శాలరీ లో కోత విధిస్తానని బెదిరీస్తున్నారని విసి కు పిర్యాదు చేసారు. కెమికల్స్, స్టేషనరీ ఒక గదిలో పెట్టి తాళం వేసుకుంటారని, హాస్టల్స్ లో మరమ్మతుల కోసం చెక్ ఇవ్వదని, చైర్మన్ గా ఉండి జాతీయ సేవ పథకం చెక్ ల పై సంతకం చెయ్యకపోవడం తో 58,000 రూపాయలు వృధా అయ్యాయని,ఆ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకొని మమ్ములను కాపాడాలని వినతిపత్రం ఇచ్చారు.వీసీ మాట్లాడుతూ, కమిటీ వేసి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఒప్పంద సంఘం నాయకులు డా రవికుమార్, డా భూమయ్య,డా ప్రభాకర్ రెడ్డి, డా శ్రీధర్ రెడ్డి, డా పర్వతాలు,అధ్యాపకులు డా ఈశ్వర్, డా చిన్నాదేవి, సరిత, డా శిలాస్, రామ్మోహన్, డా కరుణాకర్ రెడ్డి,డా శ్రీనివాసులు, డా అర్జున్ కుమార్ చెన్నయ్య, సురేష్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు : ఏఎస్ఐ శ్రీనివాసులు

**లింగాల, మేజర్ న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ ఏ ఎస్ ఐ శ్రీనివాసులు అన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ స్టేజ్ వద్ద ఏ ఎస్ ఐ శ్రీనివాసులు ఆధ్వర్యం లో పోలీసులు వాహనాలను ముమ్మరంగ తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య.కిషన్. శ్రీనివాసులు ఉన్నారు.

## నేడు మూల్యాంకన కేంద్రానికి సెలవు

### - డిఇఓ గోవిందరాజులు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో జరుగుతున్న పదో తరగతి మూల్యాంకనం కేంద్రానికి ఏప్రిల్ 9 తేదీన ఉగాది పండుగ, 11 తేదీన రంజాన్ పండగలను పురస్కరించుకొని మంగళ, గురువారాల్లో సెలవు ప్రకటించారు. ఈ రెండు పండుగలు సందర్భంగా సెలవు ఉంటుందని మిగతా రోజులు యథావిధిగా మూల్యాంకనం కేంద్రంలో ఉపాధ్యాయులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ డిఈఓ గోవిందరాజులు తెలిపారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం 6వ రోజు సోమవారం 23,161 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం జరిగిందన్నారు. 609 మంది ఉపాధ్యాయులు పదో తరగతి స్పాట్లో పాల్గొని సోమవారంతో మొత్తం 99019 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడంతో 65 శాతం ప్రక్రియ పూర్తయిందని డిఇఓ తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలో బురాన్ గడ్డ వద్ద నూర్ మసీదులో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మంజూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న తర్వాత, ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపావాస దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, భారతదేశం కుల మతాలకు అతీతంగా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండటం దేశ ఔన్నత్యాన్ని చాటి చెబుతుందని అన్నారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి, కోళ్ళ వెంకటేష్, శంషుద్దీన్, నూరుద్దీన్ , రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, ఫయాజ్, కావలి తాయప్ప, రాజశేఖర్ రెడ్డి, వల్లంపల్లి లక్ష్మణ్, అన్వర్ హుస్సేన్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, ఇమ్రాన్ షేక్అన్వార్, వసీమ్,నయీమ్, అజీజ్ , ఆశఫాక్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగాండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456


# తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా





**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ లతో నీటి సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని జనవాసాలకు ప్రతిరోజు త్రాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో బోరు మోటర్లు, ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయి అధికారులు అందరూ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సంప్రదిస్తూ నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు పత్రికలలో వార్తలు వస్తే అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి లభ్యత, తాగునీటి డిమాండ్, సప్లై తదితర వివరాలను మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండొద్దని, ప్రభుత్వ బోర్లు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల పై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ బల్క్ వాటర్ సప్లై కు ఎలాంటి సమస్య లేదని, జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 255 గ్రామ పంచాయతీలకు అవసరం మేరకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయి నుండి గ్రామ స్థాయి, మున్సిపాలిటీలలో ఎంపీఓ లు, ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ కార్యదర్శులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందిస్తూ జిపి నిధులతో బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్ మోహన్, ఇంట్రా, గ్రిడ్ ఈఈ లు శ్రీధర్ రెడ్డి, భీమేశ్వరరావు, డి ఆర్ డి ఓ నర్సింగరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ డిఈ లు, ఏఈ లు, ఎంపిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొదటి విడత ఎన్నికల శిక్షణ తరగతులు

### - పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల పీవో, ఏపీవో, అధికారులకు పూర్తి అవగాహన కలిగివుండాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** లోక్‌సభ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని పోలింగ్ రోజున నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహిచారు. నాగర్‌కర్నూల్, కోల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట్, పీవో, ఏపీవోలకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు సంబంధించి పి.ఓ,ఎ.పి.ఓ సిబ్బంది మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో 2417. మంది పాల్గొన్నారు అని తెలిపినారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, టోటల్, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్‌లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తలెత్తే సమస్యలు తమ దృష్టికి తీసుకొని రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ తెలిపినారు. అనంతరం పోలింగ్ సిబ్బంది గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన కొన్ని లోటు పాటులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భోజన సదుపాయాలను పరిశీలించి ఆహార నాణ్యత ప్రమాణాలను ఎన్నికల సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, శిక్షణ నోడల్ అధికారి గోపాల్ , కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం ఒక ప్రకటన ద్వారా ఉగాది ,రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులు రంజాన్ పండగను ఆనందంతో సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

